
జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 29-5-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 686 పేజీలు: 4 వెల : రూ.7



# ఉద్దానం ఉద్ధరణా..

# భూముల అపహారణ..!

☀ సిలగాం వద్ద ప్రభుత్వ భూములు ఏపీఐఐసీకి బదలాయింపు ☀ ఈ భూముల్లో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు ప్రయత్నాలు ☀ ఎంఎస్ఎం ఈ ముసుగులో అనుమానాలు రేకెత్తిస్తున్న వ్యవహారం ☀ బోర్డు పాతినంతవరకు రహస్యంగా సాగిన ప్రక్రియ




**సోంపేట మే 28 (వార్త):** కవిటి మండలం సిలగాం గ్రామ రెవెన్యూ పరిధిలో గల ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గల ప్రభుత్వ భూములను ఏపీఐఐసీకి బదలయించడం పట్ల ఈ ప్రాంతంలో అనేక అనుమానాలకు ప్రభుత్వం తెరతీసింది. ఇప్పటివరకు పారిశ్రామికీకరణకు నోచుకోని ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సిలగాం సమీపంలో ఉద్యాన పంటలతో విలసిల్లుతున్న 20 ఎకరాల మెట్టు భూమిపై ప్రభుత్వం కన్ను పడటంతో ఈ ప్రాంత రైతాంగంలో ఆందోళన మొదలైంది. ప్రభుత్వం పేర్కొంటున్నట్లుగా ఈ భూములను మొదట ఏపీఐఐసీకి బదాలాయించి అనంతరం ఏ కార్పొరేట్ కంపెనీకో కట్టబెట్టే యోచనలో ప్రభుత్వం ఉందంటూ అనేకమంది అనుమానిస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన 20 ఎకరాల భూముల్లో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్దానంలో పారిశ్రామికీకరణకు పునాదులు వేయడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఒకవైపు అధికార పార్టీ నుంచి ప్రచారం కొనసాగిస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న భూపందేరాల నేపథ్యంలో ఇక్కడ కూడా విలువైన భూములను ఏ కంపెనీకో కట్టబెట్టి పాలకులు తమ ప్రయోజనాలు నెరవేర్చుకునే ఆలోచనలో ఉన్నారంటూ జనంలో ఆగ్రహం కూడా వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు ఈ విషయమై కనీస ప్రస్తావన లేని నేపథ్యంలో అకస్మాత్తుగా శిలగాం వద్దనున్న ప్రభుత్వ భూముల్లో ఏపీఐఐసీ బోర్డు ప్రత్యక్షం కావడంతో అన్ని వర్గాల్లోనూ దీనిపై చర్చ జరుగుతోంది. ఉద్దానం ప్రాంతాన్ని నిజంగా ఉద్ధరించాలన్న ఆలోచన లేక పారిశ్రామికేకరణ పేరుతో బడా బాబులకు కారు చౌకగా కట్టబెట్టాలన్న దురలోచనా అన్నది ఈ ప్రాంత ప్రజల్లో నెలకొన్న డైలమా.

ఇప్పటివరకు అధికారికంగా ఏ ఒక్కరూ దీనిపై ప్రకటన చేయకపోవడం ప్రజల్లో అయోమయం నెలకొంది. ఏపీఐఐసీ ఏర్పాటుచేసిన బోర్డులో మాత్రం 13 కోట్ల 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టనున్నట్లు మాత్రం పేర్కొనడం గమనార్హం. రోడ్లు డ్రైనేజీ లైటింగ్ మొదలైన కార్యక్రమాల నిర్వహణకు కోట్లది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చు చేసి తద్వారా ఈ ప్రాంతీయులకు ఉపయోగపడే ఎటువంటి కార్యక్రమాన్ని ఇక్కడకు తీసుకురానున్నారో ప్రభుత్వ పెద్దలు ఇప్పటికి సెలవివ్వకపోవడం అందరిని ఆలోచింపజేస్తోంది.

ఇంత రహస్యంగా చేయాల్సిన అవసరం ఏమిటా అన్నది ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి కనీసం గ్రామపంచాయతీ తీర్మానం కూడా లేకపోవడం, గ్రామసభ నిర్వహించి ప్రజల్లో ఈ ప్రాజెక్టు పట్ల అవగాహన కల్పించడం చేయకపోవడం లో ఆంతర్యం ఏమిటా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రాంత అభివృద్ధిని కోరుకునే ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కూడా ఇప్పటివరకు ఈ విషయమై మౌనం వీ డకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందంటూ పలువురు వాపోతున్నారు.

## రైతుల కోరిందొకటి... జరిగిందొకటి..

ఇచ్ఛాపురం పలాస నియోజకవర్గంలో గల కవిటి, కంచిలి, సోంపేట, మందస, వజ్రపు కొత్తూరు మండలాల్లో సుమారు 20వేల ఎకరాల్లో గల ఉద్యాన పంటలకు సంబంధించి ముఖ్యంగా కొబ్బరి అధిక విస్తీర్ణంలో సాగులో ఉన్నందున రైతాంగం అభివృద్ధిలో భాగంగా సిలగాం వద్దనున్న 20 ఎకరాల ఉద్యాన శాఖ భూముల్లో కోకోనట్ పార్క్ ఏర్పాటు చేయాలన్న రైతుల డిమాండ్ దశాబ్దాలుగా ఉన్న సంగతి తెలిసిందే. కొబ్బరి పంట లో తెగుళ్ళ నివారణ పంట అభివృద్ధి అధిక దిగుబడులు మొదలైన వాటి సాధన కోసం కొబ్బరి పరిశోధన కేంద్రం కూడా ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఎంతో కాలంగా ఉంది. ఇటువంటి ముఖ్య డిమాండ్లను ప్రభుత్వం పక్కనపెట్టి విలువైన ఇక్కడ భూములను ఏపీఐఐసీకి బదలాయించడం ఎంతవరకు సమంజసమని రైతాంగం ప్రశ్నిస్తోంది.

## సందేహాలకు ఎమ్మెల్యే సమాధానం ఇవ్వాలి

సిలగాం వద్ద నున్న విలువైన భూముల్లో జరగబోయే పరిణామాలు గూర్చి పరిస్థితులను గూర్చి ఈ ప్రాంతీయుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఎమ్మెల్యే అశోక్ కే ఉందని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. ఆయన ప్రమేయం లేకుండా ఇక్కడ ఎటువంటి కార్యక్రమానికి బీజం పడదని పేర్కొంటున్నారు. అందుకే ఈ విషయంలో ప్రజలకు అవగాహన పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పబ్లిక్ లో చర్చ జరుగుతోంది.

# అంబరాన.. మహానాడు వేడుక

✳ ముగిసిన మహానాడు ✳ 73 క్లస్టర్లలో నిర్వహణ ✳ పెద్ద ఎత్తున పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు ✳ తెలుగు తమ్ముళ్లలో సరికొత్త ఉత్సాహం

**శ్రీకాకుళం, మే 28 (వార్త):** జిల్లాలో మహానాడు సంబరాలు గురువారం ముగిసింది. ఎనిమిది నియోజకవర్గాల్లోని 73 క్లస్టర్లలో మహానాడును నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని వేదికల వద్ద నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారీ స్క్రీన్లపై టీడీపీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్, ఇతర నాయకుల ప్రసంగాలు, తీర్మానాలను వీక్షించారు. శ్రీకాకుళం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొండు శంకర్ ఆధ్వర్యంలో మహానాడు సంబరాలు ఘనంగా నిర్వహించారు. అలాగే జిల్లావ్యాప్తంగానూ పసుపు పండగలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ అనుమానాస్పద మృతి

✳ స్నేహితుడితో గొడవ తర్వాత ఉరివేసుకున్న యువకుడు ✳ చంపేసి ఆత్మహత్యగా చూపిస్తున్నారు ✳ మృతుడి కుటుంబం ఆరోపణలు

**పలాస, మే 28 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని జయరామచంద్రపురం గ్రామానికి చెందిన పూడి చిన్నబాబు (32) మృతి పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం చిన్నబాబు తాళబద్ర గ్రామంలో జరుగుతున్న ఒక సంబరాల భోజనానికి హాజరయ్యాడు. ఆ తర్వాత రాత్రి వరకు చిన్నబాబు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అతని కోసం గాలించారు. ఈ క్రమంలో రాత్రి 11:30 గంటల ప్రాంతంలో జయరామచంద్రపురం శివారులోని తోటలో, ఒక టేకు చెట్టుకు తాడుతో ఉరివేసుకుని చిన్నబాబు నిర్జీవంగా వేలాడుతూ కనిపించాడు. ఘటనా స్థలంలో అతను తాగిన మద్యం సీసా కూడా లభ్యమైంది. మృతుడు చిన్నబాబుకు ఇంకా వివాహం కాలేదని, చేతికందివచ్చిన కొడుకు చిన్న వయసులోనే క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కాగా, స్నేహితుడితో గొడవ తర్వాత ఉరివేసుకున్నడని ఆరోపించారు. చిన బాబును చంపేసి ఆత్మహత్యగా చూపిస్తున్నారని కుటుంబం ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపు తున్నారు. పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాశీబుగ్గ సిఐ రామకృష్ణ దర్యాప్తు చేపట్టారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## క్రీడా నైపుణ్యం పెంపొందించాలి

**పలాస, మే 28 (వార్త):** చిన్నారుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించాలని పలాస మున్సిపల్ కమిషనర్ ఐ.శ్రీనివాసులు పేర్కొన్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పలాస వేదికగా నిర్వహిస్తున్న స్కేటింగ్ కోచింగ్ క్యాంప్‌కి క్రీడా కిట్లు, ప్రొటీన్‌తో కూడిన బెల్లం చెక్కీలను స్కేటింగ్ క్రీడాకారులకు గురువారం పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులను క్రీడలతో భాగస్వామి కావాలని, క్రీడలు ఒక్క భాగం కావాలని, వచ్చే అవకాశాన్ని ప్రతి ఒక్క వినిగించుకోవాలని కోరారు. క్రీడలపై ఆసక్తి ఉంటే జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోచ్చని తెలిపారు. క్రీడల ద్వారా పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, అప్పుడే ఈ ప్రాంతానికి గుర్తింపు వస్తుందని చెప్పారు. జిల్లా రోలర్ స్పోర్ట్స్ కార్యదర్శి బి. చంద్రావతి మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలని సద్వినియోగం చేసుకోవాలని, కడపలో స్పోర్ట్స్ స్కూల్ కొరకు ఎంపికలుకి ఆన్లైన్ లో దఖాస్తు పొందాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కిట్లుని స్కేటింగ్ క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ కోచ్ గోపాల కృష్ణ, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**మందస, మే 28(వార్త):** తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు(ఎన్టీఆర్) జయంతి వేడుకలు పలాస నియోజకవర్గం మందస మండలంలో అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని హరిపురం, బాలిగాం, మందసటౌన్‌లలో పార్టీ శ్రేణులు, అభిమానులు ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమాలకు పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకన్నచౌదరి మాట్లాడుతూ.. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున జోహార్ ఎన్టీఆర్, ఎన్టీఆర్ అమర్ రహే అంటూ చేసిన నినాదాలతో మందస మండలం మారుమోగింది. ఈ వేడుకల్లో గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు, పార్టీ అధ్యక్షుడు బావన దుర్యోధనతో పాటు మందస మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్లస్టర్‌ల్లో మహానాడు జోష్

- పలాసలో పండగ వాతావరణం
- టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- గ్రామ స్థాయి నుంచి గర్జించిన క్యాడర్
- అట్టహాసంగా మహానాడు ముగింపు వేడుకలు



**పలాస, మే 28 (వార్త):** పలాస నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాలు రాజకీయ ఉత్సాహానికి ప్రతీకగా మారాయి. నియోజకవర్గ పరిధిలోని వివిధ క్లస్టర్‌లలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాలను పలాస నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల అప్పలనాయుడు, పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి కలిసి విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు ప్రదర్శిస్తున్న చురుకుదనం, ప్రజల భాగస్వామ్యం, నాయకుల సమన్వయం కార్యక్రమాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి క్లస్టర్‌లో పార్టీ జెండాలతో సందడి నెలకొనగా, కార్యకర్తల నినాదాలు, నాయకుల సందేశాలతో మహానాడు సభలు రాజకీయ వేడిని రగిలించాయి. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు మహనీయుడు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమాలు టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. పలుచోట్ల ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించగా.. పార్టీ సిద్ధాంతాలు, ఎన్టీఆర్ ఆశయాలపై నాయకులు ప్రసంగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోళ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు మహానాడును విజయవంతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అభినందించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్లస్టర్ స్థాయి వ్యవస్థ బలంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని గ్రామ గ్రామానికీ చేర్చే మహోత్సవమని వ్యాఖ్యానించారు. పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాలను పండగ వాతావరణంలో విజయవంతం చేస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాల సాధనకే తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న క్యాడర్‌నే టీడీపీ అసలైన బలం అని పేర్కొన్నారు.

భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీకి మరింత బలమైన పునాది వేసే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మహానాడు కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. పలాస నియోజకవర్గం అంతటా టీడీపీ శ్రేణుల్లో కనిపించిన ఉత్సాహం పార్టీకి గ్రామ స్థాయిలో ఉన్న బలాన్ని మరోసారి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గో గ్రీన్ మందస సంస్థ సేవలు అభినందనీయం



**మందస, మే 28(వార్త):** పర్యావరణ పరిరక్షణ కోసం గో గ్రీన్ మందస సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ఆదర్శ ప్రాయమని తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, క్లస్టర్ కన్వీనర్ కొర్ల కన్నారావు, యూనిట్ కన్వీనర్ దుంకురు తిరుపతి అన్నారు. మందస మండల తెలుగు దేశం పార్టీ మహానాడు సందర్భంగా గో గ్రీన్ సంస్థ అందించిన మొక్కలను నాటారు.

అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు భావన దుర్యోధన, దాసరి తాతరావు, దేవరశెట్టి మార్కండేయులు, ఐరన్ ట్రీగార్డులను అమర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందస మెయిన్ రోడ్ డివైడర్ లో మొక్కలు నాటి, గో గ్రీన్ సంస్థ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం ఆనందకరమైన అంశమని అన్నారు. పలు సేవా కార్యమాలకు సాయి మోహన్ రిసోర్సెస్ ఫౌండేషన్ చేస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. గో గ్రీన్ సంస్థ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం గొప్ప విషయమని అన్నారు. వేసవి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని ప్రతీ వారం వాటర్ ట్యాంక్ ద్వారా నీరు అందివ్వడం ద్వారా మొక్కలను సంరక్షించడంలో వారికున్న అంకితభావానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాన మహేష్, జగ్గా బెహరా, గార కృష్ణరావు, ముడుమంచి నవీన్ కుమార్. మామిడి కోదండరావు తదితరులు పాల్గోన్నారు.

## జామియా మసీదులో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు

- పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్న ముస్లిం పెద్దలు



**నరసన్నపేట, మే 28(వార్త):** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని నరసన్నపేటలోని జామియా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ప్రార్థనల్లో సుమారు 200 మంది ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అల్లాకు నమాజ్ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువులు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అల్లా భగవంతుడి మార్గంలో నడుచుకుంటూ మానవతా విలువలను కాపాడాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా మసీదు పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.

సోదరభావం, పరస్పర గౌరవం, త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. శాంతి, సామరస్యాలకు ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసి పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## శక్తి యాప్‌పై వేతనదారులకు అవగాహన

- స్వీయ రక్షణ, రహదారి భద్రతపై పోలీసుల సూచనలు
- హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని హెచ్చరిక



**నరసన్నపేట, మే 28 (వార్త):** జమ్ము గ్రామంలోని నల్లకర్రచెరువులో పనిచేస్తున్న వేతనదారులకు గురువారం శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, బాలికల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన పోలీసులు, బాలబాలికలు స్వీయ రక్షణపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో శక్తి యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా రహదారి భద్రతపై కూడా అవగాహన కల్పించారు. జాతీయ రహదారులు, గ్రామీణ రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. మహిళలు, యువత శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు ఎం. గిరిధర్, భీమారావు, మహిళా పోలీస్ కానిస్టేబుల్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలు కాగితాలకే పరిమితమా?

- నరసన్నపేటలో పారిశుధ్య నిర్వహణపై ప్రజల అసంతృప్తి
- డంపింగ్ యార్డులో నిలిచిపోయిన బేలింగ్ యంత్రం



**నరసన్నపేట, మే 28(వార్త):** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఇచ్చిన సూచనలు క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదనే విమర్శలు నరసన్నపేటలో వినిపిస్తున్నాయి. ఈనెల 16వ తేదీన నరసన్నపేటలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణలో నిర్లక్ష్యం కొనసాగుతోందని ప్రజలు చెబుతున్నారు. ముఖ్యంగా కొత్త కర్ర చెరువు సమీపంలో నిల్వచేసిన చెత్తను ఇప్పటికీ తొలగించకపోవడంతో దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చెత్త పేరుకుపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్ నిర్వహణ కూడా పూర్వస్థితికే చేరుకుందని స్థానికులు విమర్శిస్తున్నారు. సీఎం పర్యటన సందర్భంగా తడి, పొడి చెత్త వేరు చేసి సంపద సృష్టిస్తామని, ప్లాస్టిక్ వ్యర్థాలతో బేలింగ్ యంత్రం ద్వారా కొత్త వస్తువులు తయారు చేస్తామని అధికారులు వివరించినప్పటికీ, ప్రస్తుతం అక్కడ ఏర్పాటు చేసిన బేలింగ్ యంత్రం పనిచేయడం లేదని ఆరోపిస్తున్నారు. చెత్త నిర్వహణలో సరైన ప్రణాళిక లేకపోవడం, యంత్రాల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలు ఆశించిన స్థాయిలో అమలుకావడం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చెత్తను తరలించడం, డంపింగ్ యార్డును శుభ్రంగా ఉంచడం, నిలిచిపోయిన యంత్రాలను మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం పారిశుద్ధ్య నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు.



## వర్చువల్ మహానాడులో ఎమ్మెల్యే రమణమూర్తి

- ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు
- సారవకోటలో భారీ పాల్గొన్న నాయకులు, కార్యకర్తల

**సారవకోట, మే 28 (వార్త):** బొంతు జంక్షన్ వద్ద ఉన్న శ్రీ రత్నాలనాయుడు హాల్‌లో గురువారం నిర్వహించిన క్లస్టర్-7 వర్చువల్ మహానాడు కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. వర్చువల్ మహానాడు కార్యక్రమంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు చర్చించినట్లు సమాచారం. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపేలా మహానాడు నిర్వహణ జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికారి ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాధు కృష్ణారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ సురవరపు తిరుపతిరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పొద్దిన రత్నాలునాయుడు, సారవకోట వైస్ ఎంపీపీ ప్రతినిధి శోభనపురం మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## క్రమశిక్షణ, అంకితభావానికి తెలుగుదేశం పార్టీ నిదర్శనం

- క్లస్టర్-5 వర్చువల్ మహానాడులో బగ్గు అర్చన
- పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపు

**నరసన్నపేట, మే 28 (వార్త):** నరసన్నపేట నియోజకవర్గం పరిధిలోని ఉర్లాం శ్రీ సన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన క్లస్టర్-5 వర్చువల్ మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి బగ్గు అర్చన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా క్రమశిక్షణ, అంకితభావం కలిగిన రాజకీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. పార్టీ స్థాపన నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. పార్టీ మరింత బలోపేతం కావాలంటే ప్రతి కార్యకర్త సమిష్టి భావంతో పనిచేయాలని, గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, నాయకత్వం సూచించిన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో అందరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రజా సమస్యలపై పార్టీ ఎల్లప్పుడూ స్పందిస్తుందని, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. మహానాడు కార్యక్రమం పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ప్రముఖ వ్యాపారి నాగభూషణంకు నివాళులు



**సోంపేట మే 28(వార్త):** సోంపేటకు చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి బరాటం నాగభూషణరావు(81) ఇటీవల మృతి చెందడంతో ఆయన నివాసం వద్ద పెద్ద సంఖ్యలో అభిమానులు స్నేహితులు హాజరై చిత్రపటానికి నివాళులర్పిస్తున్నారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సోంపేట పట్టణానికి వస్త్ర వ్యాపారాన్ని విస్తరించడంలో ఆయన కృషి ఎనలేనిదని పలువురు పేర్కొంటున్నారు. ఎంతోమంది వ్యాపారస్తులకు నాగభూషణం ఆదర్శం అని పేర్కొంటున్నారు. ఆయనకు భార్యతో పాటు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

# త్యాగానికి తలవంచిన భక్తి

**-కాశీబుగ్గ జామియా మసీదులో ఘనంగా బక్రీద్ ప్రార్థనలు**

**-ఆలింగనాలతో ఆప్యాయతలు**

**- సోదరభావంతో**

**ముస్లింల సందడి**



**పలాస, మే 28 (వార్త):** కాశీబుగ్గలో భక్తి వాతావరణం కనిపించింది. కాశీబుగ్గ జామియా మసీదు బక్రీద్ పండుగ వేళ భక్తి పరవశంతో కళకళలాడింది. ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటైన ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్)ను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు మసీదుకు తరలివచ్చి ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు. మసీదు పరిసరాలు ప్రార్థనలతో మారుమోగగా, భక్తుల రాకపోకలతో పండుగ సందడి నెలకొంది.

తెల్లటి సంప్రదాయ దుస్తుల్లో పెద్దలు, కొత్త బట్టల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రార్థనలు ముగిసిన అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరుల మధ్య కనిపించిన ఆప్యాయత, సోదరభావం అక్కడి వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చింది. శాంతి -- సౌభ్రాతృత్వానికి సందేశం ఇస్తూ ప్రత్యేక ప్రార్థనల అనంతరం మత పెద్దలు బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. త్యాగం, సేవా భావం, మానవత్వానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ సమాజంలో ప్రేమ, శాంతి, సోదరభావం పెంపొందించాలని పిలుపునిచ్చారు. దేశంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని ప్రత్యేక దువాలు నిర్వహించారు. పేదలు, అనాథలకు సహాయం చేయడం ద్వారానే బక్రీద్ సారాంశం నెరవేరుతుందని మత పెద్దలు పేర్కొన్నారు.

## చిన్నారుల సందడి.. పండుగ కళ

బక్రీద్ వేడుకల్లో చిన్నారుల సందడి ప్రత్యేకంగా కనిపించింది. రంగురంగుల కొత్త దుస్తుల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొనగా, కుటుంబ సభ్యులతో కలిసి ఫొటోలు దిగుతూ ఆనందంగా గడిపారు. మసీదు పరిసరాల్లో పండుగ కళ స్పష్టంగా కనిపించింది. కట్టుదిట్టమైన భద్రత నడుమ.. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు మసీదు పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించుకునేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

## అన్ని మతాల ప్రజల శుభాకాంక్షలు

స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మతాల ప్రజలు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా కాశీబుగ్గలో జరిగిన బక్రీద్ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జామియా మజీద్ కాశీబుగ్గ-పలాస మునిసిపాలిటీ ప్రెసిడెంట్ ఎస్‌కే బాషా, సెక్రటరీ ఎస్‌కే బషీర్, మజీద్ గురువు మహమ్మద్. ముక్తార్ ఆలం, మసీద్ పెద్దలు మీర్ ఖాదర్, సయ్యద్ హుస్సేన్ (మాజీ సెక్రటరీ),అబ్దుల్లా ఖాన్, ఫిర్దోష్ ఖాన్, మహమ్మద్ షమ్మీ అహ్మద్, మహబూబ్ , ఖాసిం (ఉదయపురం), జమీల్ ( వెంకటేశ్వర కాలనీ), మసీదు సభ్యులు జిలానీ, మీర్ ఖాసిం, రాజేష్ ఖాన్, సయ్యద్ షాయిద్, అబ్దుల్లా ( టైల్స్ వర్క్), గౌస్ తమీం ( పలాస కాశీబుగ్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు) మహమ్మద్ షాబుద్దీన్, ఆటో బషీర్.గౌస్, సల్మాన్ (పప్పు) తదితరులు పాల్గొన్నారు.

# పెన్సిల్ ముల్లుపై ఎన్టీఆర్

**- నరసన్నపేట కళాకారుడి ప్రతిభకు ప్రశంసలు**

**నరసన్నపేట, మే 28(వార్త):** మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు నందమూరి తారక రామారావు 104వ జయంతిని పురస్కరించుకుని నరసన్నపేటకు చెందిన ఓ కళాకారుడు తన అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. పెన్సిల్ ముల్లుపై ఎన్టీఆర్ సూక్ష్మచిత్రాన్ని రూపొందించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. నరసన్నపేట సంతపేటకు చెందిన స్వర్ణకారుడు వీరమల్లు శివ నాగ నరసింహాచారి అత్యంత సూక్ష్మంగా రూపొందించిన ఈ కళాఖండం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్న పరిమాణంలోనూ ఎన్టీఆర్ ముఖ కవళికలను స్పష్టంగా ప్రతిబింబించేలా రూపొందించడం కళాకారుడి నైపుణ్యానికి నిదర్శనమని స్థానికులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా కళాకారుడు మాట్లాడుతూ, ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో ఆయన జయంతిని పురస్కరించుకుని ఈ సూక్ష్మచిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. గురువారం నిర్వహించనున్న మహానాడులో ఈ కళాఖండాన్ని ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. చిన్న పరిమాణంలో అద్భుతమైన కళాత్మకతను ప్రదర్శించడం ఎంతో కష్టసాధ్యమని, అయినప్పటికీ పట్టుదలతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కళాఖండాన్ని చూసిన స్థానికులు, కళాభిమానులు ఆయన ప్రతిభను ప్రశంసించారు. సాంప్రదాయ కళలకు ప్రోత్సాహం లభిస్తే మరెన్నో అద్భుతమైన కళాఖండాలు వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.



# అన్న ఆశయాలను కొనసాగిద్దాం

**- మహానాడు వేడుకల్లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు**

**-వాడవాడల్లా పసుపు దళం**

**-పార్టీకి కార్యకర్తలే అధినేతలు**




**పలాస, మే 28(వార్త):** స్వర్గీయ దివంగనేత ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిద్దామని పలాస నియోజవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి అన్నారు. గురువారం పలాస మున్సిపాలిటీ, పలాస, వజ్రపుకొత్తూరు మండలలో పార్టీ పరిశీలికుడు కోళ్ల అప్పలనాయుడుతో కలిసి వెంకన్న చౌదరి మహానాడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెంకన్న చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత నేత నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఈ ఏడాది ప్రతి క్లస్టర్లోనూ మహానాడు నిర్వహించారు. ఇందులో భాగంగా పలాస నియోజకవర్గంలోని పలాస-కాశీబుగ్గ మున్నిపార్టీతో పాటు పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాలు పండగ, వాతావరణాన్ని తలపించాయి. ఆయా క్లస్టర్లలో ఏర్పాటుచేసిన మహానాడులో పాల్గొనేందుకు నియోజకవర్గ పరిశీలకుడు కోళ్ల అప్పలనాయుడుతో కలసి వీసీ పర్యటించారు. ఈ సందర్భంగా పలు సభల్లో వీసీ మాట్లాడుతూ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అధినేతలని పేర్కొన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలు వ్యాప్తి చేయడంలోనూ, మహిళకు ఆస్తి హక్కుల్లో సమానవాటా ఇచ్చే అంశంలో అన్న ఎన్టీఆర్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన అంశాన్ని కేంద్రప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకుని అన్ని రాష్ట్రాలు అవలంబించేలా రాజ్యాంగంలో మార్పులు చేసినట్లు చెప్పారు. అలాగే మహిళల స్వయం ఉపాధికి డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి, వారిలోని.. నైపుణ్యాన్ని వెలికితీయడమే కాకుండా, వారు తయారుచేసిన వస్తువులకు మార్కెట్ సదుపాయాన్ని కల్పించిన ఘనత టీడీపీ జాతీయాధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ నిర్ణయాన్ని దాదాపుగా ప్రతి రాష్ట్రం అమలు చేస్తోందన్నారు. ఓ ఇరవయ్యేళ్లు ముందుగా ఆలోచించి అడుగులు వేసే విజనరీ బాబు అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అంటేవే బడుగులు ఉన్నతికి పనిచేసే పార్టీ అని చెప్పారు.

## పసుపు దళం.. ఉరికే ఉత్సాహం

ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు. టీడీపీ శ్రేణులుకు దిశానిర్దేశం చేసిన నేతలు

## వీసీ డ్యాన్స్.. శ్రేణుల్లో జోష్...

పూండిలో వీసీ పర్యటించిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ అక్కడి టీడీపీ కాయకులు, కార్యకర్తలు శిరీషమ్మ పాటలతో డీజేని ఏర్పాటు చేశారు. కార్యకర్తల ఉత్సాహంపై హర్షం వ్యక్తం చేస్తూ మహానాడు ఏర్పాట్లు ఘనంగా చేయడంతో వీసీ హర్షం వ్యక్తం చేస్తూ. ఆయా ప్రాంతాల్లోని నాయకులను కొనియాడారు. చంద్రబాబునాయుడుకు జై అంటూ జై జై శిరీషమ్మ అనే నినాదాలతో హెూరెత్తించారు. శిరీషమ్మ పాటకు వీసీ డ్యాన్స్ చేశారు.

ఈ కార్యక్రమంలో పలాస నియోజవర్గ టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలు అరికట్టాలి

**- ఏఐసీసీ ఓబీసీ జాతీయ కో ఆర్డినేటర్ దువ్వాడ డిమాండ్**

**పలాస, మే 28 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో భూ కబ్జాలు అరికట్టి నీతివంతమైన పాలన అందించాలని ఏఐసీసీ ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ దువ్వాడ జీవితేశ్వర రావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ వేరువేరుగా పంచాయితీలుగా ఉన్న కాలంలో మొదట నగర పంచాయతీగా, ఆ తరువాత మున్సిపాలిటీగా అవతరించి ఇప్పటి వరకు నాలుగు సార్లు మున్సిపల్ ఎన్నికలు జరిగాయని, ఈ ప్రాంతంలో భూ కబ్జాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో 2000 సంవత్సరం నుండి రియల్ ఎస్టేట్ రంగంలో భూముల విలువ అమాంతంగా పెరగడంతో భూ ఆక్రమణలు..భూ కబ్జాలు మొదలయ్యాయని, ఏ ప్రభుత్వం వచ్చినా ఈ కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉందన్నారు. ఇది అన్ని ప్రభుత్వాల్లో, అన్ని పార్టీల్లో ఉన్న విషయమని అందరికీ తెలిసిన వారిపై చర్యలు శూన్యమని అన్నారు. గతంలో అనేక సంవత్సరాలుగా, అనేకసార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, ఇలాగే కబ్జాల పరంపర కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అంగుళం భూమి కూడా మిగలదని, పర్యావరణానికి పెను సవాల్ ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు మనకు తరతరాలుగా వస్తున్న వారసత్వ సంపదని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులది, ప్రజా ప్రతినిధులు, ప్రజలదని అన్నారు. 50 ఏళ్ళ క్రితం మన పూర్వీకులు ఇప్పటిలా భూ కబ్జాలకు పాల్పడి ఉంటే, ఈ సరికి పర్యావరణం నాశనమై మానవాళి మనుగడకే కష్టం అయ్యేదని, మనకెందుకులే అనే మన ఉదాశీనతే వారి బలమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 36 వార్డుల్లోనూ మంచి అభ్యర్థులను నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నేర చరిత్ర, భూ కబ్జాల చరిత్ర ఉన్న వారిని పక్కన పెట్టాలని రాజకీయ పార్టీలకు సూచించారు. ఎన్నికల్లో ఓట్లకు డబ్బు, లిక్కర్ పంపిణీ చేయరాదని, ఓటు విలువను గుర్తించి, ఓటుకు డబ్బు ఇస్తే తిరస్కరించి నీతి, నిజాయితీ కలిగిన మంచి వారిని ఎన్నుకోవాలని కోరారు. నీతి నిజాయితీతో కూడిన మంచివారితో పురపాలక సంఘం ఏర్పడితే, నీతి గల అధికారులు వస్తారని, పుర ప్రజలకు నీతిగల సేవలు అందుతాయని పేర్కొన్నారు. కోట్లు ఖర్చు పెట్టి ఓట్లు కొనుగోలు చేస్తూ ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అవుతున్నారంటే, అది కేవలం వారు ఖర్చు చేసిన దానికి వంద నుండి వేల రెట్లు సంపాదన కోసమే గాని, ప్రజల మేలు కోసం కాదన్నారు. ఈ విషయంలో పక్క రాష్ట్రమైన తమిళనాడులో ఓట్లకు డబ్బు పంపిణి చేయకుండా నిజాయితీగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలే మనకు స్ఫూర్తి అని అన్నారు. ఈ లక్ష్య సాధన కోసం మనలో కొంత మంది మొదట ప్రచారం మొదలుపెట్టి "మన ప్రాంతం, మన ప్రజలు, మన సంపద, మన పాలన" అనే విధంగా ప్రజలను, ముఖ్యంగా యువతను మేల్కొలిపి, మనకు తరతరాలుగా మన పూర్వీకుల నుండి వస్తున్న మన వారసత్వ సంపదను కాపాడుకుందామని డా. దువ్వాడ అన్నారు. పలాస నియోజకవర్గంలో మన కళ్ళ ముందే చెరువులు, గట్లు, కాలువలు, కొండలు, భూములు ఏదేచ్ఛగా మాయమవుతున్నాయని తెలిసినా అలా చూస్తూ ఉండడం, ఉపేక్షించడం కూడ ప్రజల తప్పేనని, అందు వలన పట్టణంలోని ప్రజలందరం చేయి చేయి కలుపుదాం..పర్యావరణాన్ని, ప్రభుత్వ సంపదను కాపాడుకుందా మని పిలుపునిచ్చారు.





## మాకన్నపురంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**సోంపేట మే 28(వార్త):** మాకన్నపురం గ్రామంలో క్లస్టర్ 10లో గురువారం టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ మద్దిల నాగేశ్వరరావు ఏఎంసి చైర్ పర్సన్ మద్దిల విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి జయంతిని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నూతన శకానికి తెరతీసిన ఎన్టీ రామారావు మహానుభావుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాలు పైగా నిరంతర పోరాటాలతో ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం వర్చువల్ పద్ధతిలో మహానాడు రెండో రోజు కార్యక్రమం నిర్వహించారు. పలువురు సీనియర్ నేతలకు సన్మానం చేపట్టారు. కార్యక్రమంలో లోకనాథ్ మహంతి మల్ల కోదండరావు రత్నాల వెంకటరమణ తామాడు పాపారావు బేసి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మందస వీధుల్లో ట్రాఫిక్ కష్టాలు

**- పార్కింగ్ లేకపోయినా భారీ వాహనాల నిలిపివేత**

**- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు**


**మందస, మే 28(వార్త):** మేజరు పంచాయతీ మందసకు సమస్యలు తప్పడంలేదు.. వీధుల్లో సైతం వాహనాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల కష్టాలను వ్యాపారులు పట్టించుకోవడంలేదు. దీంతో భారీ వాహనాలను ప్రవేశంతో ప్రజలు, ద్విచక్ర వాహనాలు, కార్లు రాకపోకలు అంతరాయం కలిగిస్తున్నాయి. పెద్ద, పెద్ద గొడౌములు జనవాసాల మధ్య నిర్మించడంతో భారీ లారీలలో వచ్చే సరుకులు, సామానులు గంటల కొద్దీ వీధుల్లో నిలిచిపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో శాసనవీధి ఎంట్రన్స్ లో ఉన్న మందస గ్రామదేవత స్వాగతద్వారం వ్యాపారులకు వచ్చిన సరుకుల లారీ ధ్వంసం చేసింది. అమ్మవారి స్వాగతద్వారం నిర్మాణం నేటి వరకు పూర్తికాలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే పదుల సంఖ్యలో సమస్యలు ఈ భారీ వాహనాలతో కలుగుతున్నాయి. కొంతమంది బడా వ్యాపారుల స్వార్థం కోసం మందసలో పలు ప్రమాదాలు, సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కరణంవీధిలో ఈ భారీ వాహనాలు తరుచుగా వస్తుంటాయి. వాటిలో ఇబ్బందులు కలుగుతున్నాయని, ట్రాఫిక్ కష్టాలు కూడా ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు, అధికారులు స్పందించి, అనుమతిలేని భారీ వాహనాలతో కలుగుతున్న సమస్యలకు చెక్ పెట్టాలని వారు కోరుతున్నారు.




# జేసీఐ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

**ఇచ్ఛాపురం, మే 28(వార్త):** జేసీఐ ఇచ్ఛాపురం, జెమ్స్ హాస్పిటల్, రాగోలు శ్రీకాకుళం సంయుక్త ఆధ్వర్యంలో రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. తీవ్రమైన ఎండలు, అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ ప్రజల ఆరోగ్య సేవే లక్ష్యంగా జేసీఐ ఇచ్ఛాపురం సభ్యులు అంకితభావంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మందికి పైగా రోగులు పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు. రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. అదనంగా కార్యక్రమానికి హాజరైన ప్రజలకు మరియు సభ్యులకు దాదాపు 250 మందికి పైగా మజ్జిగ పంపిణీ చేయడం ద్వారా జేసీఐ ఇచ్ఛాపురం తమ సేవా భావాన్ని చాటిచెప్పింది. జోన్ ప్రెసిడెంట్ ఆర్‌పీపీ చైతన్య వసంతవాడ జన్మదినాన్ని పురస్కరించుకుని గిఫ్ట్ ఆఫ్ సర్వీస్‌గా ఈ మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించడం కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. కార్యక్రమంలో సభ్యులు బోయిన శ్రావణ్ - అధ్యక్షుడు, సంతోష్ సాహు - కార్యదర్శి, కల్లా జైదేవ్ - ప్రాజెక్ట్ చైర్మన్, శణ్ముఖ్ తంగుడు, అభిలాష్ వజ్రాపు, ధర్మరాజ్ రెడ్డి, ఎం. స్వరూప్, సీహెచ్ పవన్, వేద ఆర్కిటెక్ట్స్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# మురుగుకూపంలా రోటరీ నగర్

**సోంపేట మే 28(వార్త):** సోంపేట మేజర్ పంచాయతీలోని రోటరీ నగర్ వీధి మురికి కూపంలా మారింది. అనునిత్యం కోర్టులకు వెళ్లే ప్రజలు న్యాయవాదులు ఇతరులకు ప్రధాన మార్గమైన ఈ వీధిలో మురికి కాలువ ఎంతోకాలంగా శుభ్రం చేయకపోవడం సమస్యాత్మకంగా మారింది. మురికి కాలువలో చెత్తాచెదారాలు మురికి నీరు విపరీతంగా పేరుకుపోయి దోమలకు పూర్తి నిలయంగా మారింది. ఈ కాలువగుండా నీరు మెయిన్ రోడ్డు కాలువకు ప్రవహించడంలో ఎదురవుతున్న సాంకేతిక అవరోధాలను గ్రామపంచాయతీ పరిష్కరించడంలో సరైన చర్యలు తీసుకోవడం లేదని అక్కడి ప్రజలు పేర్కొంటున్నారు. దీంతో విపరీతమైన దుర్వాసన, దోమల బెడద భరించలేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ అధికారులు వెంటనే దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**మందస, మే 28(వార్త):** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కూటమి నాయకులు అన్నారు. మందస మండలంలోని కొంకడాపుట్టి పంచాయతీ సవరకొంకడాపుట్టి గ్రామంలో సిమెంట్ రహదారి నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా సవరకొంకడాపుట్టి ప్రాంతానికి సరైన రహదారి సౌకర్యం లేదని, నేటికి సమస్య పరిష్కారమయ్యిందన్నారు. రెండు లక్షల రూపాయలతో సిమెంట్ రహదారి నిర్మాణం చేస్తున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో జనసేన మందస మండల ఉపాధ్యక్షుడు సవర శివ, తెలుగుదేశం పార్టీ నాయకుడు సవర రాజు, ప్రత్యేకాధికారి ప్రసన్నకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనీషా గ్రామస్తులు పాల్గొన్నారు.



## 30 కేజీలకు పైగా గంజాయి స్వాధీనం

* రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్

* వాహనం, మొబైల్ ఫోన్లు సీజ్

**శ్రీకాకుళం, మే 28 (వార్త):** జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణాపై ఇచ్ఛాపురం పట్టణ, రూరల్ పోలీసులు గురువారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి మొత్తం 30.680 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. చిన్నం నాయుడు తెలిపారు. కేసు వివరాలు వెల్లడించారు. గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ఇచ్ఛాపురం పట్టణ పోలీసు ఎస్.ఐ ఎం. ముకుందరావు, అనుమానాస్పదంగా సంచరిస్తున్న రాహుల్ విష్ణు ఇంగ్లే అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద నుండి 22.250 కేజీల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు మహారాష్ట్ర రాష్ట్రం జల్నా ప్రాంతానికి చెందినవాడని, ఒడిశా రాష్ట్రానికి చెందిన గంజాయి వ్యాపారులతో సంబంధాలు పెట్టుకొని బరంపురం - ఇచ్ఛాపురం మార్గంలో గంజాయిని తరలిస్తూ మహారాష్ట్రకు రవాణా చేస్తున్నట్లు వెల్లడించాడు. రైల్వే మార్గం ద్వారా గంజాయిని తరలించే క్రమంలో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద పోలీసులకు చిక్కినట్లు తెలిసింది. అలాగే గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇచ్ఛాపురం మండలం ఎం. తోటూరు జంక్షన్ సమీపంలోని రైల్వే క్రాసింగ్ గేటు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న ఇచ్ఛాపురం రూరల్ పోలీసు ఎస్.ఐ ఆర్ జనార్ధనరావు.. అనుమానాస్పదంగా తిరుగుతున్న లికు బెహరా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద నుండి 8.430 కేజీల గంజాయి, ఒక మొబైల్ ఫోన్, హోండా యాక్టివా స్కూటీను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు తన అన్నయ్య గౌర బెహరాతో కలిసి ఒడిశా రాష్ట్రం ఖందమాల్ ప్రాంతం నుండి గంజాయిని తీసుకొచ్చి, రైల్వే మార్గం ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు వెల్లడించాడు. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కు గంజాయిని తరలించే క్రమంలో పోలీసులకు పట్టుబడినట్లు తెలిసింది.

### ఎన్టీఆర్‌కు నివాళి

**శ్రీకాకుళం, మే 28(వార్త):** మహానాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా గురువారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో నివాళు లర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మే 28వ తేదీని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పీ శ్రీనివాసరావు.. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మహానాయకుడు ఎన్టీఆర్ ప్రజాహిత పరిపాలనకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలకు అందించిన సేవలు, ఆయన పరిపాలనా దక్షత, తెలుగు సమాజానికి చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### కలెక్టరేట్‌లో..

డాక్టర్ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సూర్యనారాయణ, సెట్ శ్రీ ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకటప్పలనాయుడు, జిల్లా టూరిజం ఆఫీసర్ ఎన్ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు అదుర్స్

- చిన వంకలో పోటెత్తిన పసుపుదళం..
- పెల్లుబిక్కిన అభిమానం
- ఉద్దానం క్లస్టర్‌లో పసుపు పండుగ వాతావరణం

**పలాస, మే 28 (వార్త):** అభిమానం.. క్రమశిక్షణ.. నిబద్ధత.. విశ్వసనీయత తెలుగుదేశం పార్టీకి ఈ నాలుగు మూల స్తంభాలు. దశాబ్దాల కాలం గడిచినా..కొత్త పార్టీలు పుట్టు కొచ్చినా.. రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఆ పార్టీ అభిమానుల్లో, కార్యకర్తల్లో ఆవిర్భావం నాటి అభిమానం, అధినాయకత్వం నేర్పిన క్రమశిక్షణ, నాయకత్వం పట్ల విశ్వసనీయత చెక్కుచెదరలేదని రెండు రోజులు జరిగిన వర్చువల్ మహానాడు నిరూపించింది. సాధారణంగా ఒక రాజకీయ కార్యక్రమానికి రకరకాల తాయిలాలు చూపితే కానీ జనం హాజరు కావడం కష్టం. అగ్ర నాయకులు నేరుగా హాజరైతే తప్ప కార్యకర్తలు తరలి రావడం చాలా అరుదు. కానీ ఎక్కడో అమరావతిలో కూర్చుని నిర్వహించిన మహానాడును తిలకిస్తూ, నాయకుల ప్రసంగాలను వింటూ.. టీవీ తెరల ముందు పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు బారులు తీరి కూర్చోవడం రాజకీయ చరిత్రలో అరుదైన సందర్భం. ప్రధానంగా పలాస నియోజకవర్గంలో వజ్రపుకొత్తూరు మండలం చిన వంక లో తెలుగుదేశం పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి దువ్వాడ హేమ బాబు చౌదరి నేతృత్వంలో ఏర్పాటుచేసిన వర్చువల్ హైబ్రిడ్ మహానాడు సరికొత్త పంథాలో ఎంతో అంగరంగ వైభవంగా పోటెత్తిన పసుపుదళం భారీగా తరలిరాగా, పండగ వాతావరణంలో జరిగింది. పలాస నియోజకవర్గ పరిధిలో జరిగిన అన్ని క్లస్టర్ల కంటే చిన వంకలో మహానాడు అందర్నీ ఆకట్టుకుంది. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నిర్వహించిన మహానాడు ప్రాంగణంలో ఎక్కడ చూసినా పసుపు జెండాలు, పార్టీ నినాదాలు, కార్యకర్తల సందడి మధ్య అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎజెండా ప్రకారం ఫుల్ జోష్ వాతావరణంలో జరిగాయి. తొలుత దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి పలాస నియోజకవర్గం సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి, టిడిపి పలాస నియోజకవర్గం రాజకీయ పరిశీలకులు కోళ్ల అప్పలనాయుడు, దువ్వాడ హేమ బాబు చౌదరి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నేతలు మాట్లాడుతూ, " సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు " అనే మహోన్నత సిద్ధాంతం తో స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నిరంతరం ప్రజల కోసం పోరాడే ఉద్యమ పార్టీ అని వారంతా స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త అధినేతని.. అదే టిడిపి సిద్ధాంతమన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సంక్షేమం, రైతుల అభ్యున్నతి వంటి అంశాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల కోసం పనిచేస్తూ వచ్చిన చరిత్ర టిడిపికే సొంతమని వక్తలు చెప్పారు. రాష్ట్ర పురోగతికి మహానాడు వేదిక తీసుకునే నిర్ణయాలు దోహదపడతాయని, పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నాయకులంతా పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు గౌరవం కల్పించే పార్టీగా తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గ్రామస్థాయి కార్యకర్తలే టిడిపికి అసలైన బలమని,



వారి సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యతకు అధిష్టానం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. అభివృద్ధి, ఉపాధి యువత భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో ప్రజల సహకారం అత్యంత అవసరమని భావించి మహానాడులో ఈ తీర్మానం ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమైన విషయమని నేతలు పేర్కొన్నారు. మన భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకునే వేదిక మహానాడు అని, దేశంలో వివిధ రాజకీయ పార్టీలు వచ్చి కాలగర్భంలో కలిసిపోయాయని టిడిపి ఒక్కటే నిత్య చైతన్యంతో క్రమశిక్షణ కలిగి కార్యకర్తలందరికీ కల్పిస్తుందని వారు స్పష్టం చేశారు. కొందరు కార్యకర్తలు అవకాశాలు రాలేదని బాధ పడవద్దని , సరైన సమయంలో వారి సేవలు తప్పక అధిష్టానం గుర్తిస్తుందని వారు భరోసా కల్పించారు. అధికారంలోకి వచ్చిన 23 నెలల్లోనే అన్ని నామినేటెడ్ పదవులు కార్యకర్తలకు ఇచ్చారని, భవిష్యత్తులోనూ పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి, అలాంటి వారందరికీ పదవులు వస్తాయని, ప్రతి ఒక్క కార్యకర్తకు అవకాశం దక్కబోతుందని నేతలు భరోసా కల్పించారు. ప్రాంతీయ పార్టీ నుంచి జాతీయ రాజకీయాలను శాసించిన మన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు లాంటి నాయకత్వం మనకు ఉందని, భవిష్యత్తు భరోసా కల్పించే నాయకత్వం లోకేష్ రూపంలో ఉందన్నారు. ఇరువురి అడుగుజాడల్లో నడిస్తే ఖచ్చితంగా స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరుకోవచ్చని, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ నెరవేరే లక్ష్యం అతి దగ్గరలో ఉందని, అందుకు ప్రతి టిడిపి కార్యకర్త ఆశా దృక్పథంతో, క్రమశిక్షణతో పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ, క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజలతో మమేకం కావాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సూరాడ మోహన్ రావు, గోవింద పాపారావు, అరసవెల్లి ఉమామహేశ్వరరావు, కర్ని రమణ, బుల్లోడు శశిభూషణ్, పుచ్చ ఈశ్వరరావు, పోతనపల్లి సాంబమూర్తి, గోనప నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు మాయలో యువత భవిష్యత్

- "సరదాగా మొదలై జీవితాలనే మింగేస్తున్న డ్రగ్స్ దెయ్యం"
- క్యాంపస్‌లను టార్గెట్ చేసిన డ్రగ్స్ మాఫియా
- విద్యార్థులకు హెచ్‌సీ జిలానీ స్ట్రాంగ్ వార్నింగ్



**పలాస, మే 28 (వార్త):** యువతను లక్ష్యంగా చేసుకుని విస్తరిస్తున్న డ్రగ్స్ మాఫియా సమాజానికి పెను ముప్పుగా మారుతోందని హెడ్ కానిస్టేబుల్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ ఆందోళన వ్యక్తం చేశారు. "డ్రగ్స్ సరదా కాదు.. అది నెమ్మదిగా ప్రాణాలను కబళించే విషం..! ఒక్కసారి మత్తు ఉచ్చులో పడితే బయటపడటం చాలా కష్టం" అంటూ విద్యార్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలోని ఐతం కళాశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటివేషన్, డ్రగ్స్ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన నేటి యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం కాలేజీ క్యాంపస్‌లే డ్రగ్స్ ముఠాల ప్రధాన లక్ష్యంగా మారాయని జిలానీ వెల్లడించారు. విద్యార్థుల అమాయకత్వం, స్నేహితుల ఒత్తిడి, పార్టీ కల్చర్, సోషల్ మీడియా ప్రభావాన్ని ఆసరాగా చేసుకుని డ్రగ్స్ మాఫియా కొత్త కొత్త పద్ధతుల్లో యువతను మత్తు ప్రపంచంలోకి లాగుతోందన్నారు. "ఒక్కసారి సరదాగా ట్రై చేస్తే ఏమవుతుంది అనే ఆలోచనతో మొదలయ్యే అలవాటు చివరకు జీవితాన్నే నాశనం చేస్తోంది" అని హెచ్చరించారు. గంజాయి, హెరాయిన్, ఎండీఎంఏ వంటి మత్తు పదార్థాలు యువత ఆరోగ్యానికే కాకుండా వారి భవిష్యత్తుకూ శాపంగా మారుతున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు బానిసైన యువత చదువుపై దృష్టి కోల్పోయి కుటుంబాలకు దూరమై.. మానసికంగా కుంగిపోతున్నారని తెలిపారు. కొందరు తీవ్ర డిప్రెషన్, ఆందోళన, కోపావేశాలకు గురై హింసాత్మకంగా మారుతున్నారని.. మరికొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "యువత భవిష్యత్తు అంటే దేశ భవిష్యత్తు. అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసైతే సమాజం మొత్తం ప్రమాదంలో పడుతుంది. జీవితాన్ని నిర్మించుకోవాల్సిన వయసులో డ్రగ్స్ వెంటపడితే తల్లిదండ్రుల కలలు క్షణాల్లో కూలిపోతాయి. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది" అని జిలానీ అన్నారు. డ్రగ్స్ బారిన పడిన తర్వాత చాలా మంది యువత నేరాలకు పాల్పడుతున్నారని.. చోరీలు, దాడులు, హింసాత్మక ఘటనలు పెరగడానికి కూడా మత్తు పదార్థాల ప్రభావమే కారణమవుతోందన్నారు. క్షణికానందం కోసం తీసుకునే డ్రగ్స్ చివరకు జీవితకాల శిక్షగా మారుతున్నాయని హెచ్చరించారు. "చెడు స్నేహాలు, అనుమానాస్పద పార్టీలకు దూరంగా ఉండాలి. ఎవరు డ్రగ్స్ ఆఫర్ చేసినా వెంటనే తిరస్కరించాలి. డ్రగ్స్ విక్రయాలు, వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలి" అని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. చదువు, క్రీడలు, సేవా కార్యక్రమాల వైపు దృష్టి మళ్లిస్తే యువత మత్తు బారిన పడకుండా ఉంటారని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో యువతే ముందుండాలని.. సమాజంలో అవగాహన కల్పించాలని కోరారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని, తమ పరిసరాల్లో కూడా మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖకు చెందిన ఎన్‌సీసీ 14 బెటాలియన్ అధికారులు హెచ్‌సీ జిలానీని మెమెంటోతో సత్కరించారు. కళాశాల ప్రతినిధులు, ఎన్‌సీసీ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకి కృషి చేయాలి



**ఇచ్ఛాపురం, మే 28(వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు కృషి చేయాలని వక్తలు కొనియాడారు .ఎన్టీఆర్ జయంతి వేడుకలు సందర్భంగా పార్టీ ఇచ్ఛాపురం మండలం క్లస్టర్ - 2స్థాయిలో ఈదుపురం గ్రామం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఇచ్ఛాపురం మండలం తెలుగు దేశం పార్టీ వర్చువల్ మహానాడు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ కన్వీనర్ ఎస్ సహదేవ్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు చౌదరి అవినాష్,ఎపి రాష్ట్ర ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ దక్కత కామేశ్వరరావురెడ్డి, దక్కత ఢిల్లీ రావు , కో కన్వీనర్ బోర రాజేంద్ర ప్రసాద్, ఎ ఈశ్వరరావు, ఐటీడీపీ మండల అధ్యక్షుడు కె నరేంద్ర రెడ్డి,బోర యువరాజ్, కేత్రవాస్, ఎ.పురుషోత్తం,, దున్న లోకేష్, శివంగి గణపతి, దున్న కూర్మారావు, పి.పురుషోత్తం, బీమరాజు,పి. హేమరాజు, సోమయ్య, శంకర నారాయణ, సారధి, వాసు, బసంత, త్రినాథ బెహరా,6పంచాయతీలు మహిళలు ఈదుపురం, కేశుపురం, భుర్జపాడు, కొతారి, ధర్మపురం, తులసిగాం టీడీపీ అధ్యక్షుడు, కార్యదర్శులు, సీనియర్ నాయకులకి 6పంచాయతీల నుంచి 21మందికి టీడీపీ సీనియర్ నేతలుకు సన్మానం చేయడం జరిగింది. టీడీపీ అధినేత లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి యూనిట్ ఇంచార్జీ,బూత్ ఇంచార్జీ లు, గ్రామంలో నున్న వివిధ హోదాల్లో నున్న నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం



**మెళియాపుట్టి, మే 28(వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయ సాధన దశగా ప్రతి ఒకరం కృషి చేద్దామని ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులన్నారు. వర్చువల్ విధానం ద్వారా మండలంలో మర్రిపాడు, చాపర, గోప్పిలి జరుగుతున్న మహానాడు రెండవ రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వర్చువల్ విధానం ద్వారా పార్టీ అధిష్టానం చేపడుతున్న మహానాడులో చేపట్టేనున్న మీరు అంశాలను కార్యకర్తలు, నాయకులు, అభిమానులు వాటిని అవలోకనం చేసుకుంటూనే భవిష్యత్తులో గ్రామస్థాయిలో పార్టీ మరింత పటిష్టతకు చేపడుతున్న విధానాలను క్షేత్రస్థాయిలో జరిగే అమలు జరిగి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేద్దామన్నారు. క్రమశిక్షణ, అంకితభావానికి తెలుగుదేశం పార్టీ నిదర్శనమని మనందరం అదే బాటలో వెళ్దామన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహము, చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పలువురు కొనియాడారు. వర్చువల్ విధానంలో జరిగే మహానాడు జరిగే మర్రిపాడు, చాపర, గోప్పిలి క్లస్టర్లలో జరిగే కార్యక్రమంలో ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల పాల్గొన్నారు.

## తైక్వాండో విజేతలకు అభినందనలు

**ఇచ్ఛాపురం, మే 28(వార్త):** కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగిన తైక్వాండో పోటీలలో విజేతలను స్థానిక రాజా గ్రౌండ్ లో అభినందన సభ కార్యక్రమం జరిగింది

.ఈ కార్యక్రమంలో ఎక్స్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి. ఎక్స్ కౌన్సిలర్ ప్రతినిధిపిలక విజయభాస్కర్ రెడ్డి. ఆసి చిరంజీవి రెడ్డి. వ్యాపారవేత్త వల్లంపాటి శ్రీరామ్. శాసన పూరి ప్రదీప్. సీనియర్ క్రీడాకారుడు బత్తిన కృష్ణయ్య., కాదా వెంకటరమణ. బత్తుల వెంకటరమణ. ఎక్స్ కౌన్సిలర్ చాట్ల తిరుపతి మరియు బచ్చు జగన్ ఆర్మీ విశ్రాంత ఉద్యోగస్తులు ఎల్సీ రావు గవర్నమెంట్ హై స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ ఆసిలత పిల్లల యొక్క పేరెంట్స్ పాల్గొని ట్యాగ్ టీం లో కలుసుకున్న చిన్నారులను మరియు వచ్చే నెలలో మణిపూర్లో జరగనున్న సీనియర్ నేషనల్ లో పాల్గొంటున్న ఏ. భువనేశ్వరి, యు. అను సీనియర్ ప్లేయర్స్ ని అభినందించారు. అలాగే వేసవి క్రీడ శిక్షణలో భాగంగా ఈరోజు పిల్లలకు పిలక రాజ్యలక్ష్మి మరియు విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా పౌష్టికాహారం అందించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546